ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 22 ఆగస్టు, 2025 | పేజీలు : 06

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



వివరాలు మెయిన్‌లో...

## పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సందర్శన

### జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్‌ను ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు. డిటీసీ పరిసరాల శుభ్రత ,బ్యారేక్స్ ,క్లాస్,రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్ పరిశుభ్రతను ఎస్పీ తనికీ చేసారు ఈ సందర్భంగా ఎస్పీ డిటీసి ప్రిన్సిపాల్ డ్రిల్ లా క్లాస్ ఇన్‌స్ట్రక్టర్‌లో మాట్లాడుతూ డిటీసి పరిసరాలు లాక్లాస్ రూమ్స్ పరిశుభ్రంగా ఉండాలన్నారు. రిఫ్రెష్మెంట్ కోర్స్‌లో భాగంగా శిక్షణకు వచ్చే జిల్లా సిబ్బందికి నాణ్యమైన శిక్షణను అందించే విధంగా ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది నూతన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డ్రిల్ ఇన్స్పెక్టర్ లురెగ్యూలర్ పరేడ్, డ్రిల్స్ ప్రాక్టిస్, లో ఉండాలని అన్నారు. ఫిజికల్ ట్రైనింగ్ లా క్లాస్‌లను సమర్థవంతంగా నిర్వహిస్తు సిబ్బందికి నాణ్యతతో కూడిన శిక్షణను అందించాలని ఎస్పీ సూచించారు .ఈవిజిటింగ్‌లో ఎస్పీ వెంబడి డిటీసీ ప్రిన్సిపాల్ అదనపు ఎస్పీ శ్రీనివాస్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డియస్పీ, సురేందర్‌రెడ్డి, చీఫ్ డ్రిల్ ఇన్స్పెక్టర్ ఆర్‌ఐ శ్రీనివాస్ ఎఆర్ డిఎస్పీ నరేందర్ , ఆర్‌ఐలు రామారావు ,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం

## అన్ని విధాలా సహకరిస్తుంది



తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి

**ప్రజాపక్షం /హుస్నాబాద్:** తెలంగాణలో గిరిజనుల అభివృద్ధికి కాంగ్రేస్ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని తెలంగాణ బిసి మరియు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు అన్నారు. గురువారం అయన హుస్నాబాద్ పట్టణంలోని తీజ్ ఉత్సవాలకు ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా గిరిజన అరాధ్యదైవం సేవాలల్‌మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం వారి సంప్రదాయంలో తల పాగపెట్టుకుని వివాహం కాని యువతులు అచారం ప్రకారం 9రోజులు నానబెట్టి మొలకెత్తిన గోధుమల బుట్టను నెత్తిన ఎత్తుకుని వారితో కొద్దిసేపు నృత్యాలు చేసి వారిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేరిమాయాడి అశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర అంతట పాడి పంటలు సంమృద్దిగా పండి ప్రజలు అందరు సంతోషంగా ఉండాలని కొరుకున్నారు. 1978లో మాజీ ప్రధాని ఇందిరగాంధీ గిరిజనుల అభివృద్దికోసం ఎస్టీహోద కల్పించారని అన్నారు. గిరిజనుల్లో అర్థికంగా ఎదిగిన వారు పేదల కోసం సహకరించాలని కోరారు. నేను ఇప్పటికే బంజార భవనం కోసం 45 లక్షలు ఇచ్చానని దీన్ని పూర్తి చేసే భాద్యత నాదే అన్నారు. కాని దీన్ని కూడ రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. 10ఏళ్లలో ఏమీ చేయని వారు 3 ఏళ్లో ఏమీ చెస్తారని అంటుంటే బాధవేస్తుందని అవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల అభివృది కాంగ్రేస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హుస్నాబాద్ పట్టణంలోని గిరిజన భవనం ఏర్పాటు చేసుకోవడం చాల సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గిరిజనుల అందరికి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, సహకారసంఘం చైర్మెన్ బొల్లి శెట్టి శివయ్య, గిరిజన నాయకులు వీరన్న నాయక్, కైలునాయక్, రమేశ్‌నాయక్, రాజ్‌నాయక్, సరోజన, బిక్కినాయక్, శివరాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు సక్రమంగా పంపిణీ: కలెక్టర్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతులకు సొసైటీల ద్వారా యూరియాను సక్రమంగా పంపిణి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం మండలంలోని తొర్రూరు సొసైటీ ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని సోమనాథుని స్మృతి వనాన్ని, సోమేశ్వర కళ్యాణ మండపాన్ని సందర్శించి జరుగుతున్న పనులను సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నానోతో పర్యావరణ పరిరక్షణ



వివరాలు మెయిన్‌లో...

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తాటికొండ సమ్మక్క కుటుంబాన్ని భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మెన్ హరీష్‌రెడ్డి గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు 22500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని 27వ వార్డు నాయకులతో కలిసి అందించామని సమ్మక్క కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసాల రవి, మూర్తి, థామస్, పోచయ్య, కాంపెల్లి శేఖర్, చిరంజీవి, నవీన్ వారితో పాటు బిఆర్ఎస్, బిఆర్ఎస్వి యూత్ నాయకులు ఆకుదారి మనోహర్, స్వామి, ఆంగోత్ తిరుపతి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# 24న జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఈనెల 24న మహబూబాబాద్ జిల్లా జూనియర్ అథెంటిక్స్ మేటర్ నిర్వహిస్తున్నట్టు జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ భాష నాగమణి తెలిపారు. ఇందులో ఎంపికైన అథ్లెట్స్ 11వ తెలంగాణ స్టేట్ జూనియర్స్ మహబూబ్‌నగర్ పాలమూరు యూనివర్సిటీలో జరిగే అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో 24న ఆదివారం జరిగే సెలక్షన్స్ లో బాలబాలికరు వారి జనన ధ్రువీకరణ సర్టిఫికెట్ తీసుకురావాల్సిందిగా తెలిపారు. అండర్ 14, 16, 18, 20 విభాగాల్లో సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు నాగమణి తెలిపారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాత

**ప్రజాపక్షం/రామాయంపేట:** యూరియా కోసం అన్నదాతల ఎదురుచూపులు ఆగడంలేదు... గత వారం పదిరోజులుగా విసిగివేసారిన కర్షకులు తప్పని పరిస్థితిలో రోడ్డెక్కి రాస్తారోకోకు దిగారు. వీరికి బీజేపీ నాయకులు మద్దతు తెలుపడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రామాయంపేట మున్సిపాలిటిలో యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు క్యూ లైన్‌లో నిలబడుతున్నారు. అయినా ఒక్క సంచి దొరకడం లేదని నిరసిస్తూ ప్రాథమిక సహకార సంఘం వద్ద రోడ్డుపై బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యూరియా కొరతకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ బాల్‌రాజ్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపచేశారు.

# వినాయక మంటపాల వద్ద నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వినాయక చవితి పండగ ఉత్సవాలు శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ శంకర్ సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పీస్‌కమిటి సమావేశాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వినాయక మంటపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని , మండపాల వద్ద ప్రభుత్వ నియమాలు పాటించాలని, వినాయక చవితి మొదలుకొని నిమజ్జనం వరకు ఉత్సవ కమిటి బాద్యత వహించాలని కోరారు. ఉత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డీజేలకు అనుమతులు లేవని ఎవరైనా డీజేలు పెడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. కులమతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, పోలీస్‌సిబ్బంది, నాయకులు బలరాం, సురేష్ గౌడ్, దశరత్, నాగయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# 180మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల ,జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు ,రామచంద్రాపురం, రెవెన్యూ మండలాల పరిదిలోని వివిద గ్రామాలకు చెందిన 180 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పతకాల ద్వారా మంజూరైన ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డి లేని ఋణాలు అందిస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, ప్రబాకర్, అమీన్పూర్ మాజీ జడ్పిటీసీ సుదాకర్ రెడ్డి గుమ్మడిదల మాజీ జెడ్పిటీసీ కుమార్ గౌడ్, అమీన్పూర్ మాజీ ఎంపిపి దేవానందం , తెల్లాపూర్, మున్సిపాల్ మాజీ వైస్ చైర్మేన్, రాములుగౌడ్, విజయ్ ,బాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్ ,సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, దశరథ్, రెడ్డి, ఆయ మండలాల తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వృద్ధుల దినోత్సవం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాదికార సంస్థ చైర్మేన్ జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర ఆదేశాల ప్రకారం గురువారం రో దిగ్రేస్ వృదాశ్రమం సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య తనికి నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ల యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదే విధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. న్యాయ పరమైన విషయాలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచే న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డి సంప్రదించాలని తెలిపారు. 2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క థీమ్ సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం మన సమాజంలోని వృద్ధుల దృక్పథాలు ,అనుభవాలు, జ్ఞానాన్ని గుర్తించడం, విస్తరించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. ఇదిలా ఉండగా ఈ తనికిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య వృద్ధులు ది గ్రేస్ వృద్ధాశ్రమం అదికారులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి భరోసా



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జహిరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా సిద్దం ఉజ్వల్ రెడ్డి నివాసంలో గురువారం కోహీర్ మండలం మనియార్ పల్లి గ్రామానికి చెందిన బి. బుజ్జమ్మ చికత్స కు 60 వేల ముఖ్యమంత్రి సహాయ నిది మంజూరు కాగా భర్తకు చెక్కును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్దం ఉజ్వల రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తు ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాదులకు ఉచిత చికిత్స ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈసహాయ నిది చెక్కుల మంజూరుకై కృషి చేసినరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ససెట్విన్ యన్ గిరిదర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డిలకు బాదిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. సిడిసి చైర్మేన్ ముబీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షద్ పటేల్ మహ్మద గౌసోద్దీన్, నర్సింహా యాదవ్, మానియార్ పల్లి కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడలో వారాహి డయగ్నోస్టిక్ ప్రారంభం

## పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/ రామచంద్రాపురం :** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో వారాహి డయాగ్నస్టిక్ సెంటర్ ను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో డయగ్నోస్టిక్స్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక పరికరాలతో ప్రజలకు తక్కువ ధరల్లో వైద్య పరీక్షలు అందుబాటులో ఉండటం స్థానికులకు ఎంతో ఉపయోగం అని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు ప్రైవేటు రంగం కూడా ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. బీరం గూడ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకోచ్చామని బీరం గూడ చుట్టు పక్క ప్రాంతా వారికి రేడియాలజీ గైనిక్ సేవలను అందుబాటులోకి తెచ్చామని ప్రతి ఒక్కరు. సద్వినియోగం చేసుకోవాలని డయాగ్నోస్టిక్, నిర్వాహకులు అన్వేష్‌రెడ్డి, కోలన్ రామకృష్ణారెడ్డి లు తెలిపారు.

# బతుకమ్మకుంట పనులు అందంగా తీర్చిదిద్దాలి



**ప్రజాపక్షం/జనగామ :** బతుకమ్మ కుంట పనులు అందంగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేషన్ కుమార్ అన్నారు. మున్సిపాల్టీ పరిధిలో చేపడుతున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను మున్సిపాలిటీ ఇంజనీరింగ్, ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. వాకింట్ ట్రాక్ పనులను పరిశీలించి మొరం నింపి అందంగా తీర్చిదిద్దాలన్నారు. వంపు ప్రాంతాలను మొరముతో సరి చేయించాలని, విద్యుత్ వైర్లు సరిచేసి లైట్స్ అన్ని వెలిగెలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్ పార్కులో మట్టి అంటకుండా ఆట వస్తువుల చుట్టు ఇసుక నింపాలని, పార్క్ అవరణలో చెత్త చెదారం ఉండరాదని, అవసరమైన చోట డస్ట్ బిన్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పార్కు నిర్వాహన ఎల్లవేళలా చేపడుతూ పరిశుభ్రంగా ఉంచాలని, అందమైన పూల మొక్కల కొరకు మట్టి తీయించి ఎర్రమట్టి పోయాలన్నారు. నీటిలో పేరుకుపోయిన నాచును తొలగించేందుకు మత్స్యశాఖ అధికారి సహకారం తీసుకోవాలన్నారు. ఉద్యానశాఖ అధికారి శ్రీధర్‌రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** మహిళా శిశు వికాలాంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అబియాన్ క్రింద మాదకద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ రవాణా పై వోక్సన్ యూనివర్సిటీ కంకోల్ విద్యార్థిని విద్యార్థులకు గురువారం అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ చట్టంపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల సరఫరా ముఠాలు ప్రదానంగా విద్యార్తుల నే లక్ష్యంగా చేస్తూ వారిని మాదకద్రవ్యాలకు అలవాటు చేసే వారి ద్వారానే మాదకద్రవ్యాల సరఫరా చేస్తున్నారని విద్యార్థులు వాటి కోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీ ర్యం చేసుకుంటున్నారని తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగ ఉండాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అదికారిణి లలితా కుమారి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయముతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ పరివర్తన కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లుగా తెలియజేసారు. ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న ,విక్రయిస్తునన నషా ముక్తి బారత్ అబియాన హెల్ప్ లైన్ నెం 14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అదికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు. విద్యార్థులచే నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. వోక్సన్ యూనివర్సిటీ డైరెక్టర్ శశికాంత్ ,ఉపాద్యాయ యూనివర్సీటీ డీన్ అన్నం నేని శ్రీలత, శ్రీదర్ డైరెక్టర్, అండ్ సెక్యూరిటీ, కాంకోల మెడికల్ ఆఫీసర్, రాణి ఎక్సైజ్ ప్రోహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, జగదీశ్వర్, పోలీస్ అధికారి మహిళా జిల్లా సాదికారత సమాన్వయకర్త పల్లవి, మహిళా శిశు దివ్యాంగుల ,వయో వృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి




ప్రజాపక్షం /మరిపెడ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. గురువారం మరిపెడ మండలం అనేపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ లో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంటి లోపల, బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఉండే కుండీలు, కూలర్లలో, ఉపయోగం లేని వస్తువుల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు.ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్లశ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగాజీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారంతీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు.సుమారు 200 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏఎన్ఎంలు కీర్తి, ఎంఎల్ హెచ్ పి సౌజన్య, సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, హెల్త్ అసిస్టెంటెంట్లు నరసయ్య, సాంబయ్య,ఆశా కార్యకర్త పార్వతమ్మ, పుష్ప, భార్గవి, కైక, సునీత, విజయ లక్ష్మి, ధనలక్ష్మి , నసీమా పాల్గొన్నారు.

## హేమాచలం నూతన ఇఒగా మహేష్



ప్రజాపక్షం/మంగపేట:తెలంగాణలో రెండవ యాదగిరిగుట్టగా పిలువబడే ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో హేమచల గుట్టల్లో స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మి నృసింహస్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి దైత అమ్మవార్ల ఆలయానికి నూతన కార్యనిర్వాహణాధికారిగా రేవెల్లి మహేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఈఓగా ఉన్న శ్రవణం సత్యనారాయణ నుండిబాధ్యతలుస్వీకరించగానూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కు ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ, పవన కుమారాచార్యులు న్యాతని సీతయ్య ఆలయ సిబ్బందికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## అడిషనల్ కలెక్టర్‌కు అభినందన



ప్రజాపక్షం/ములుగు: ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జిని గురువారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంసిఎస్ రాంపతి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, జిల్లా సీనియర్ రైస్ మిల్లర్లు గోపు వాసుదేవరెడ్డి, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/మహదేవపూర్: ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎంపిటిసి కొయ్యల శంకరయ్య ను గురువారం కాంగ్రెస్ నాయకుడు కట్కం అశోక్ పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షుడు పోలు మొండయ్య,మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ ,తదితరులున్నారు.

## నానో యూరియా వాడకంపై అవగాహన ఉండాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల



ప్రజాపక్షం/గూడూరు/కొత్తగూడ:నానో యూరియా వాడకంపై అధికారులు డీలర్లు అవగాహన పెంచుకుని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల అన్నారు.గురువారం కొత్తగూడ మండలంలోని పోగుళ్ళపల్లి ఊట్ల గ్రామంలోని యూరియా కేంద్రాలను మండల వ్యవసాయశాఖ అధికారి జక్కుల ఉదయతో కలిసి ఆమె తనిఖీ చేశారు.పోగుళ్లపల్లి గ్రామంలో ఉన్న పాక్స్ కేంద్రం వద్ద యూరియా కోసం ఉన్న రైతులకు నానో యూరియా వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు.జిల్లా ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి విజయ నిర్మల మాట్లాడుతూ 500 యంఎల్ నానో యూరియా బాటిల్ ఒక 45 కిలోల యూరియా బస్తాకి సమానమని పనిచేసే సామర్థ్యం కూడా నానో యూరియాకు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.చాలా సులువుగా చాలా రకాల పురుగుమందులు నానో డీఏపి నానో యూరియా నానో జింక్ తో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలియజేశారు. రైతులు 30 రోజుల తర్వాత నానో యూరియా వాడకోవచ్చని డ్రోన్ల ద్వారా కాని చేతి పంపుల ద్వారా గాని పిచికారి చేసుకోవచ్చన్నారు.ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువగానే ఉంటుందన్నారు. ఖర్చు కూడా ఆదా అవుతుందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల్లో పెద్ద ఎత్తున నానో యూరియా వాడకంపై శ్రద్ధ చూపేలా అవగాహన పెంచాలని డీలర్లకు అధికారులు సిబ్బందికి సూచించారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ ఏఈఓలు రాజు అరవింద్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## 24న యోగా పోటీలు

ప్రజాపక్షం/మహబూబాబాద్ :మహబూబాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగబోవుఆదివారం ఆగస్టు 24 వ తారీకు 2025న జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాలబాలికలు మరియు జూనియర్ బాల బాలికల యోగా పోటీలు (ట్రెడిషనల్, బ్యాక్ బెండు ఫార్వర్డ్బెండ్ ట్విస్టింగ్ హ్యాండ్ బ్యాలెన్స్ ,లెగ్ బ్యాలెన్స్ , ఆర్టిస్టు) నిర్వహించబడునని అధ్యక్ష , కార్యదర్శి తూణం పుష్పలీల, నరేష్ గారు తెలియజేశారు ఆధార్ కార్డు డేట్ ఆఫ్ బర్త్ వివరాలతో ఉదయం 8 గంటలకు హాజరు కావాల్సిందిగా తెలిపారు. పాల్గొనేవారు పేరెంట్స్ నుంచి రిస్క్ సర్టిఫికెట నుండి తీసుకు రావాలని, వివరాలకు 8919703008, 9985185287 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా వారు తెలిపారు.

## బాధితునికి 'బంజారా యువ చైతన్య' సహాయం

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన వ్యక్తి గృహం కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలిపోవడంతో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల బంజారా యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ వారు స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శి కి సమాచారం ఇచ్చి బాధితుడు బానోత్ బాల్యకు తాత్కాలికంగా ఉండేందుకు తాటిపత్రిని అందించారు. ఈసందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్ ఆదేశాల మేరకు ఈకార్యక్రమం చేపట్టినట్లు బంజారా యువ చైతన్యం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.కూలిపోయిన గోడ స్థానంలో మళ్లీ గోడ కట్టాలన్న గృహాన్ని సైతం ఆర్థిక సహాయంతో తాత్కాలికంగా తాటి పత్రిని అందించడం జరిగింది. నాయకులు బన్సీలాల్ బాలునాయక్ అఖిల్ వెంకన్నతదితరుల పాల్గొన్నారు.

## గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేయాలి



ప్రజాపక్షం/ తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో శానిటేషన్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంల ఎంపీడీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో చెత్తా,చెదారం పేరుకుపోయి దుర్వాసనతో ప్రజలు అనేక ఇబ్బందులతో రోగాల బారిన పడుతున్నారని అన్నారు. సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ గ్రామస్థాయి నుంచి సర్వేలు నిర్వహించి ప్రభుత్వం అవలంభిస్తున్న ద్వంద్వ వైఖరిని విడనాడి ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయించే పరిస్థితి లేదన్నారు. మురుగు కాల్వలలో నీరు పేరుకుపోవడంతో తొలగించే పరిస్థితి లేదన్నారు. మండల ప్రత్యేక అధికారులు తక్షణమే స్పందించి గ్రామాలు, మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగించి శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ డివిజన్ నాయకులు ఉడుగుల రాములు, బంగారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపేయాలి

ప్రజాపక్షం/తొర్రూరు : ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 24న హనుమకొండలో నిర్వహించే బహిరంగ సభ పోస్టర్లను గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండలను కొనసాగిస్తుందన్నారు. శాంతిచర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరిందని, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, మావోలతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఛత్తీస్‌గఢ్ తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారని అన్నారు. ఆదివాసీలను అంతం చేసే విధానాన్ని విడనాడాలని కోరారు. ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలన్నారు. సీపీఐ నాయకులు ఓమ భిక్షపతి, వల్లపు సాయిలు, నర్సింహాచారి, నాయకులు ఉడుగుల రాములు, మల్లయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లె కుమార్

ప్రజాపక్షం/తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ పార్టీ సంస్థాగతంగా జనగామ జిల్లా కేంద్రంగా పని చేస్తున్న తరుణంలో జిల్లా కార్యవర్గంలో తొర్రూరు పట్టణానికి చెందిన మాజీ మండల అధ్యక్షుడు పల్లె కుమార్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా అధ్యక్షుడు ఎస్. రమేష్ ప్రకటించారు. తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన పల్లె కుమార్ 2001 నుండి ఏబీవీపీ కార్యకర్తగా, తొర్రూరు భాగ్ (డివిజన్)కో కన్వీనర్‌గా, కన్వీనర్‌గా, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా, వరంగల్ జిల్లా కో కన్వీనర్‌గా, ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టి అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించారు. 2014 నుండి బీజేపీ కార్యకర్తగా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా, 2015 నుండి 2019 వరకు బీజేపీ తొర్రూరు మండల అధ్యక్షుడుగా, 2019 నుండి 2025 వరకు బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న క్రమంలో బీజేపీ అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించారు. పల్లె కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమోహన్‌రెడ్డి, కేవీఎల్ఎన్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆరుట్ల దశమంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీపోచమ్మతల్లి బోనాల ఉత్సవాలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** పోచమ్మతల్లి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందంగా ఉండా లని పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి అన్నారు. మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో అంబే ద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో ఆన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతూజలకళను సంతరించుకున్నాయని అన్నా రు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్ర మంలో బోనాల ఉత్సవ కమిటి సభ్యులు కుల్ల వెంకటేశ్, కుల్ల సత్యం, కుల్ల నాగరాజు, జంగం భూమలింగం, జంగరాయి వెంకటేశ్, బేగరి నాగ రాజు, పంబాల రవీందర్, బేగరి నవీన్, బేగరి ప్రభాకర్, బేగరి హరీశ్, కుల్ల సాయి, జంగరాయి తరుణ్, సీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీగురుపీఠంలో గురుభక్తుల పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** స్వామివారి ప్రవచనా లతో భక్తులను తన్మయం చేస్తున్న గూడురు శ్రీగు రుపీఠంలో ట్రస్టు ఛైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకు మార్‌గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గురు వారం భకక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదత్తాత్రేయస్వామి, షిరిడిసాయినాధుని ఆల యంలో దివ్యమూర్తులకు భక్తులు అభిషేకం, అర్చ నతో పాటు విశేషపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం సాయిబాబా ఆల యంలో హారతి నిర్వహించి సాయినాధుడి సంకీర్త నలు ఆలపించి ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లిం చుకున్నారు. ట్రస్టు ఛైర్మన్ శివకుమార్‌గౌడ్ మాట్లా డుతూ మెదక్ జిల్లాలో మరో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్ది గూడురు, శివ్వంపేట ప్రాంత మంతా కూడా ప్రతినిత్యం స్వామివారి ప్రవచ నాలు దైవారాధనను శ్రీగురుపీఠంలో బోధించబ డేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

# రూ.2కోట్లతో సిసి రోడ్డు నిర్మాణం



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని టీపీ పీసీ వర్కింగ్ ప్రెసెడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే మున్సిపల్ పరిధిలోని రాజం పేట ఎక్స్ రోడ్ నుంచి ఈద్గా వరకు రూ. కోట్లు వెచ్చించి సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్న సందర్భంగా అందుకు అధికా రులు వెంటనే పనులు ప్రారంభించాలని జగ్గారెడ్డి అధికా రులకు సూచించారు. సంగారెడ్డి, మున్సిపల్ ,పబ్లిక్ హెల్త్ అధికారులతో జగ్గారెడ్డి సమీక్ష నిర్వహించారు. రాజం పేట పిల్టర్ బెడ్ ప్రాంగణంలో పూర్తిగా సీసీ రోడ్ వేయాలని అధికారులకు సూచించారు. పిల్టర్ బెడ్‌లో ఎప్పుడు వెలుతురు ఉండేలా ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నా రు. రాజంపేట నుంచి ఈద్గా వరకు సీసీ రోడ్డు పిల్టర్ బెడ్‌లో సీసీ లైటింగ్ పనులకు మొత్త ం రూ. కోట్లు ఖర్చు అవుతుందని జగ్గారెడ్డికి అధి కారులు వివరించారు. సెప్టెంబర్ 10 వరకు పనులు ప్రారంభించాల న్నారు. మున్సిపల జన రల్ ఫండ్ ద్వారా ఈ పనులు చెప్పాలని జగ్గా రెడ్డి అధికారులకు సూ చించారు. వేరే ఏదైనా ఫండ్ వచ్చిన తర్వాత జనరల్ ఫండ్ కు అడ్జెస్ట్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ లకు అనుమతి కోరాలని జగ్గారెడ్డి అధికారులు సమ క్షంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికా రులు స్థానిక ప్రతినిధులతో కలిసి ఈ ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు.

# పెండింగ్ రహదారుల వివరాలపై ఆరా

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి ఎమ్మెల్యేక్యాంపుకా ర్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సమావేశం నిర్వహించారు. సంగారెడ్డినియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రహదా రుల వివరాలు పంచాయతీ రాజ్ శాఖ అదికారులకు అడిగి తెలుసుకున్నారు. నూతన రహదారుల మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారుల దృష్టికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీసుకెళ్తూ పంచాయతీ రాజ్ మినిస్టర్ దృష్టికి కూడా లేఖ ద్వారా తెలియజరస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. అనంతరం నేడు ప్రారంభం కానున్న పనుల జాతర కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింతాప్రబాకర్‌ను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆహ్వానం అందించారు. నియోజకవర్గంలోని ప్రధానంగా పూర్తిగా దెబ్బ తిన్న రోడ్ల మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ యుగేందర్ డీఈలు దీపక్, సుబాస్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# గుమ్మడిదల నివాసికి డాక్టరేట్ అందజేత



**సబిత తల్లిదండ్రుల ఆనంద భాష్పాలు**

**ప్రజాపక్షం/గుమ్మడిదల :** హైదారాబాదులోని ఉస్మా నియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పట్టాను ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన 84వ స్నాతకోత్సవం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ ఉస్మానియా యూనివ ర్సిటీ వైస్ చాన్సలర్ ప్రోపెసర్ కుమార్ చేతుల మీదుగా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పాస్టర్ దినాకర్, సువర్ణ, కుమార్తె డాక్టరేట్ పట్టాను గళ్ల సబితా అందుకోవడం జరిగింది. చిన్న తనం నుచే విద్య పట్ల ఆసక్తి కనబరిచి పలు ప్రశంసలు పొందుకున్నారు. విద్యాభ్యాసం కేంద్రీయ విద్యాలయం ఎయిర్‌ఫోర్స్ ఆకాడమీ అన్నారం ,దుండిగల్ లో అభ్యసించారు. సికిం ద్రాబాద్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజిలోని బికాం విద్యను ఉస్మానియావిశ్వ విద్యాలయం నుండి ఎం.కాం విద్యను అలగే వాణిజ్య శాస్త్రంలో పిహెచ్‌డి విద్యను అభ్యసించారు. ప్రస్తుతం మెదక్ పట్టణంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ డీగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. రిటైర్డ్ ప్రోఫెసర్ కృష్ణ కుమార్ సలహా మేరకు ఆయన ఆద్వర్యంలో (పని స్తల అసభ్యత ఉద్యోగ సంతృప్తి పై ప్రభావం ప్రభుత్వ ప్రైవేటు, రంగ బ్యాంకులపై అధ్యయనం) చేస్తూ పూర్తి అవగాహన అవ లంబించారు. సమాజంకు కూడా అవగాహన కల్పిస్తూ తనదైన శైలీలో చదువును అభ్యసించి యువతీ యవకు లకు మార్గదర్శక నిలిచారు. ఆమె మాట్లాడుతూ డాక్ట రేట్ ఆవార్డును నా తల్లిదండ్రుల ముందు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తమ కూతురు డాక్ట రేట్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తల్లిదం డ్రులు ఆనంద భాష్పాలతో పర్వంతయ్యారు. గ్రామం లోని పలువురు స్పందిస్తూ చిన్న తనం నుంచి చదువులో చలాకీగా ఉంటూ దేశానికి ఏదో సేవ చేయాలని ముఖ్యో ద్దేశంతో ఉంటుందని బావితరాలకు తమ నుండి ఏదో ఉపయోగం అందివాలని ఆశాభావంతో ఉంటారని అన్నారు.

## కానుకుంట, గుమ్మడిదల రోడ్డుకు మరమ్మతులేవి?



**ప్రజాపక్షం/గుమ్మడిదల:** కానుకుంట, గుమ్మడిదల ప్రదాన రహదారి గుంతలమయమై నిత్యం ప్రయాణి కులు అవస్థలు పడుతున్నారని పాలకులు పట్టించుకో వడం లేదని సిపి(ఐ) ఎం పార్టీ మండల కార్యదర్శి కె. రవీందర్ ఆద్వర్యంలో గురువారం కానుకుంట చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిర సన చేపట్టే తహసీల్దార్ ఎం.పరమేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. రవీందర్ మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాల నుండి కానుకుంట, గుమ్మడిదల ప్రదాన రహదారి గుంతల మయమై ప్రయాణికులకు ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్న ప్పటికి ప్రస్తుత పాలకులు పట్టించకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రహదారిని వెడల్పు నిర్మాణం పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మెదక్ ఎంపి రఘునందన్‌రావు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి కానుకుంట ,గుమ్మడిదల ప్రధాన రహదారిని కేంద్ర ప్రభుత్వ నిధులు వెచ్చించి పనులను వెంటనే ప్రారం భించాని కోరారు. రోడ్లు గుంతలను పూడ్చి దానిపై రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలన్నారు. పాలకులు స్పందించిలేని పక్షాన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదు ట నిరసన కార్యక్రమాలను చేపడాతమని హెచ్చరిం చారు. జిల్లా సిఐటియు నాయకులు శ్రీదర్ రావు, బి.హుస్సేన ,బి. గోపాల్‌రెడ్డి, ప్రభు మరిగారి యాద గిరి, మల్లన్న గారి రమేష్, దొంగుల వీరేష్ఉన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/రామాయంపేట:** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం తహశీల్దార్ రజనికు మారికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రామాయంపేట మండలంలో నెలకొన్న సమస్య లపై పోరాటం చేస్తామని మండల పార్టీ అద్యక్షులు గొల్లపల్లి నవీన్ గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీని వాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు, దయానందరెడ్డి, బాన ప్పగారి సుదాకర్‌రెడ్డి, దిలీప్‌కుమార్, వడ్ల శ్యాం, లక్ష్మణ్, సంగయ్య, శివలాల్ నాయక్, శేఖర్, మైలారం శ్యాములు, నరేష్ నాయక్, బాల్‌రాజ్, ఏసురెడ్డి, కాసుల స్వామి, భాను, బాబు, రజ నీకాంత్, చందు, ప్రదీప్, ఆశయ్య, రాజయ్య, దుబ్బయ్య, దిలీప్, హరీష్, సాయి, ప్రశాంత్, సిద్దరాములు, ఆంజనేయులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 'పనుల జాతర'పై సమీక్ష

**ప్రజాపక్షం/కొండాపూర్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంపై ఎంపిడిఓ సత్తయ్య ,పంచాయతీ కార్యదర్శులు ఉపాది హామి సిబ్బందితో గురువారం కొండాపూర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ల నిర్మాణం, పాఠశాలలో మరుగుదొడ్లు ,గ్రామ పంచాయతీ భవనాలు, కోళ్లు, మేకల షెడ్ల నిర్మాణం ,ఈత చెట్ల పెంపకం, కంపోస్ట్ ఎరువుల తయరీ ఇంకా వివిధ రకాల పనులు చేపట్టవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏపిఓ వీరప్ప ,ఈసీ గణపతి, టెక్నికల్, అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శనీశ్వరాలయం ముస్తాబు

**ప్రజాపక్షం/కొండాపూర్ :** శ్రావణ మాసం చివరి రోజు శనివారం అమావాస్య కలిసి రావడంతో శని అమావాస్య పూజలకు మాదా పూర్ లోని శనీశ్వరాలయం ముస్తాబు చేశామని ప్రదాన అర్చకులు పరమేశ్వర స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 తేది న శనివారం అమావాస్య కలసి రావడంతో ఈ యొక్క ప్రత్యేక మైన రోజును పురస్కరించుకొని కొండాపూర్ మండల పరిదిలోని మాదా పూర్ గ్రామశివారులో గల శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిసున్నామని ఈ పూజలలో భక్తులు పాల్గొని శని దేవునికి నువ్వుల నూనెతో తైలాభిషేకం, శని నివారణ పూజలు చేస్తే భక్తు లకు శని నుండి విముక్తి లబిస్తుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రధాన అర్చ కులు పరమేశ్వర్ స్వామి తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి 'నమస్తే గోమారం..'

**ప్రజాపక్షం/శివ్వంపేట:**'నమస్తే గోమారం' కార్యక్రమంలో భాగం గా గురువారం గోమారం గ్రామంలో తిరిగి సమస్యలు తెలుసుకు న్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లా డుతూ గోమారం గ్రామంలో మురికి కాలువల నిర్మాణానికి ఉపాది హామీ నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. అక్కడక్కడ కొన్ని సీసీరోడ్లు అవసరం ఉన్నాయన్న విషయం తన దృష్టికి వచ్చిందని తప్పకుండా సీసీ రోడ్ల సమస్య పరి ష్కారం అయ్యేలా ప్రయత్నిస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కరెంట్ స్తంబాలు, తీగలు అడ్డుగా ఉన్నాయని లబ్దిదా రులు తెలుపగా కరెంట్ ఏఈతో మాట్లాడి తొలగింపజేస్తామని అన్నారు. అనంతరం పలువురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ వెంక టరాంరెడ్డి, సీనియర్ నాయకులు మాధవరెడ్డి, నవీన్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ కమలపూల్‌సింగ్, కాముని శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, నాగరాజు, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు బాధ్యతను పెంచుతాయి: ఎస్పి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** డోర్నకల్ పిఎస్‌లో పనిచేస్తున్నఎ.బలరములు 1998 బ్యాచ్, పోలీసు కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతీ లభించిన సందర్భంగా వారు జిల్లా ఎస్పి శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు, ఈ సందర్భంగా ఎస్పి చేతుల మీదుగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ కి (బ్యాడ్జ్) పిన్ చేసి ఎస్పివారిని అభినందించారు.పదోన్నతి విధుల పట్ల ఉత్సాహా న్ని పెంచడమే కాకుండా బాధ్యతాయుత భావాన్ని కూడా పెంచుతుందని, కొత్త పదవిలో ప్రజలకు మరింత నిబద్ధతతో, సమర్థతతోసేవలందించాలనిఎస్పిసూచించారు.

## ఉచిత వైద్యఆరోగ్య శిబిరాలు సద్వినియోగం: డా మేఘన

**ప్రజాపక్షం / వేలేరు :**వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవిస్తున్న సంధర్భంగా హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,అప్పయ్య ఆదేశానుసారం వేలేరు మండలంలోని వివిధగ్రామాలలో రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమం(ఆర్‌బిఎస్‌కె)ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటుచేసి 21.08.2025 నుండి 23.08. 2025వరకు మండలంలోని వివిధగ్రామాలలో ఉచిత వైద్యఆరోగ్య శిభిరాలను నిర్వహిస్తున్నామని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యఅధికారి(పిహెచ్‌సి)డా,మేఘన తెలిపారు.మొదటి రోజు లోక్యతండ,శాలపల్లి ,గొల్లకిష్టంపల్లి,పీచర,కన్నారం గ్రామాలలో వైద్యసిబ్బందిచే సర్వేచేయించి అనారోగ్యానికి గురైన వారికి వివిధరకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది ఈసంధర్భంగా డా,మేఘన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపధ్యంలో ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడమే కాకుండా మనచుట్టూ ఉండేపరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో డా,మేఘన,ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ డా,దుర్గప్రసాదు,హెచ్ఇఒ , హెచ్ఎస్ కుమారస్వామి ఎఎన్ఎంలు,ఆశా కార్యకర్తలువైద్యసిబ్బంది పా ల్గొన్నారు.

## ఆగస్టు 22న ఉపాధిహామీ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/ములుగు:-** రాష్ట్రవ్యాప్తంగా 2025 ఆగష్టు 22వ తేదీన పనుల జాతర కార్యక్రమం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించబడుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం శ్రీనివాస్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఇప్పటికే పూర్తయిన పనులను ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు పూజలు చేయబడుతాయన్నారు. ఉపాధిహామీ పనులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ పనులు ప్రారంభం అవుతున్నాయన్నారు. జిల్లా పరిపాలన 2025....26 ఆర్థిక సంవత్సరానికి పనుల చర్య ప్రణాళిక ఖరారు చేసిందని, ఈ ప్రణాళికలో మొత్తం 816 పనులకు రూ.33.42 కోట్లు వ్యయం కేటాయించబడిందని ఆయన తెలిపారు.

# ఘనంగా ఓరియంటేషన్ డే వేడుకలు




**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని జయముఖి ఇన్స్ట్యూట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్ లో నూతనంగా బిటెక్‌లో చేరిన విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య అనేది భవిష్యత్తు నిర్మాణానికి ముడిసరుకు అని, కేవలం గ్రేడ్‌లకే కాకుండా నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలన్నా రు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. పలు అంశాలపై ఫ్యాకల్టీ పరిచయాలు, అకాడమిక్ నియమాలు, ప్లేస్‌మెంట్ అవకాశాలపై నూతన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో జయముఖి కళాశాల జాయింట్ సెక్రటరీ టివిఆర్ఎన్‌రెడ్డి, ట్రెజరర్ శంకర్ రెడ్డి, ఓఎస్‌డి చంద్ర శేఖర్ రెడి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు, డీన్ ఆఫ్ అకాడమీ డా క్టర్ హమీద్ పాషా, సిఎస్ఈ హెడ్ డాక్టర్ జోసెమేరీ, డాటాసైన్స్ హెడ్ డాక్టర్ గౌతమి, సిఎస్ఎం హెడ్ ప్రొఫెసర్ వ రుణ్, ఈసిఈ హెడ్ డాక్టర్ సంధ్యారాణి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ రామకృష్ణా రెడ్డి, కంట్రోల్ ఆ ఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పున్నం చందర్, మెకానికల్ విభాగ అధిపతి డాక్టర్ జవహార్, ఇఇఇ విభాగ అధిపతి , సివిల్ వి భా గ అధిపతి సాయి చరణ్, టిపిఓ డాక్టర్ శ్రీ రా మ్, క ళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఐదు మండలాల కార్యకర్తల ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి,చల్ల నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్ కుమార్,ఉపాధ్యక్షులుగా అన్కారి రాజెందర్,సూరం మహేష్,శనిగరం కిష్టయ్య,ఆకుల మధూకర్,ప్రధాన కార్యదర్శులుగా గుజ్జుల శంకర్,బొల్లం కిషన్,లింగంపల్లి వంశి,బల్ల శ్రావణ్ కుమార్,కార్యదర్శులుగా బందుగుల సంతోష్,గోరె శ్రీకాంత్,ఎంఆర్ యాదవ్,శ్యామల ప్రశాంత్,కోశాధికారిగా ఓడేటి బాల రెడ్డి,ఓబీసి మోర్చా అండల అధ్యక్షుడు సాగర్ల రవిందర్,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు దుగ్యాల రాము,సీస్ మోర్చా అమండల అధ్యక్షుడు బూడె శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.బిజేపీ పార్టీ బలోపేతానిక ప్రతిఒక్కరూ కృషి చేయాలని అలాగే ప్రధానమంత్రి మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపీ విజయానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్,మహా ముత్తారం,మల్హార్ మండలాల అధ్యక్షుడురాంషెట్టి మనోజ్ కుమార్,పూర్ణ చందర్, శ్రీకాం త్,దుర్గం తిరుపతి,బండం మల్లా రెడ్డి,మండల నాయకులు కన్నెబోయిన ఐతయ్య,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్ఒ



**ప్రజాపక్షం/ములుగు:**జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు ములుగు పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యూకేషన్ స్కూల్, కాలేజ్ బాలికల తెలుగు, ఇంగ్లీష్ మీడియం హాస్టల్‌లో జరుగుతున్న ఉచిత ఆరోగ్య శిభిరాన్ని సందర్శించి విద్యార్థినిల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని హాస్టల్ నందు ఉన్న వెల్‌నెస్ సెంటర్‌ను, వంటశాలలో వండుతున్న ఆహార పదార్థాల తీరు తెన్నులను, కూరగాయల నిల్వలను, వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోషకారం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, శరీర శ్రమను, యోగ చేసినట్లయితే విద్యార్థులందరూ ఆరోగ్యవంతులగా అవుతారని అప్పుడే ఉన్నత లక్ష్యాలతో కూడి కొలవులను సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్, రెసిడెన్షియల్ కాలేజ్ ప్రిన్సిపాల్ బి నర్మదా భాయ్, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, హెల్త్ సూపర్‌వైజర్ జాయ్ సి, ఆరోగ్య కార్యకర్తలు రవి, నర్సమ్మ, ఆశా కార్యకర్తలు, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# మోదీకి ఏజెంట్లుగా ఎన్నికల కమిషన్

**ప్రజాపక్షం/మహబూబాబాద్;**ప్రజాస్వామ్యతంగా స్వతంత్రంగా వ్యవహరించవలసిన ఎన్నికల కమిషన్ నరేంద్ర మోడీకి ఏజెంట్గా పని చేస్తుందని, భారతదేశంపై భారాలు వేస్తానని ట్రంప్ బెదిరిస్తే మోదీ స్పందించకపోవడం శోచనీయమని, స్వాతంత్ర దినోత్సవం రోజున మోడీ అమరవీరులను అవమానించేలా మాట్లాడారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించారు. బుధవారం రాత్రి మహబూబాబాద్ లోని పెరుమాండ్ల జగన్నాథం భవన్లో సిపిఎం పార్టీ కేంద్ర మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్థంతి సందర్భంగా స్మారక ఉపన్యాసం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన రాజ్యాంగ విలువలు ట్రంప్ టారిఫ్ దాడి కేంద్ర ప్రభుత్వ వైఖరి అనే అంశంపై నిర్వహించిన సెమినార్లు మాట్లాడారు. దేశంలో రోజురోజుకు సమస్యలు పెరిగిపోతున్నాయి అన్నారు. అనేక సమస్యలపై చర్చ జరగడం లేదని అన్నారు. సీతారాం ఏచూరి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రతి పని చేసినంత కాలం మతోన్మాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య లౌకిక విలువలు కోసం రాజ్యాంగం పునాది కోసం పని చేశారని అన్నారు. బీహార్లో ఎన్నికల జాబితా ఓటర్ జాబితా ఎన్నికల కమిషన్ వైఖరి మాలేగా ఉగ్రవాద కుట్ర కేసులో నిందితులకు క్లీన్ చీట్ రావడంపై భారతదేశంలో ట్రంప్ వేస్తున్న అధిక పనులపై చర్చ జరుగుతుందని అన్నారు. భారతదేశంలో అధిక పన్నులు వేస్తానని ట్రంప్ బరితెగించి మాట్లాడుతుంటే నరేంద్ర మోడీ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణ గంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్ ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, వివిధ రంగాలకు సంబంధించిన వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ కోసం స్థల పరిశీలన: కలెక్టర్



**ప్రజాపక్షం/ములుగు:**జిల్లా కేంద్రంలో నూతనంగా వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణంకు ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ గురించి అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం బండారుపల్లి జిల్లా పశు వైద్యశాల కార్యాయల ఆవరణంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఒకే మార్కెట్ ఉన్నందున జిల్లా పశు వైద్య కార్యాలయ ఆవరణంలో కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఇఇ అజయ్ కుమార్, జిల్లా పశు వైద్య శాఖ అధికారి కొమురయ్య, ములుగు తహసీల్దారు విజయభాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా దుంపల సంపత్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన దుంపల సంపత్‌ను జనగామబిజెపిజిల్లా కార్యదర్శిగా నియమించినట్లు ఆ పార్టి జిల్లా అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో మండలంలోబిజెపి పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, నాయకులు రాంమోహన్‌రెడ్డి, దశమంతరెడ్డి, కేవీఎల్ఎన్‌రెడ్డి, ఉడుగుల రమేష్, విద్యాసాగర్‌రెడ్డి, శ్రీమాన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/ఖానాపూర్:**రాష్ట్రంలో ఉన్న యూరియా నిల్వలను రైతులకు అందుబాటులో ఉంచకుండా కృత్తిమ కొరత సృష్టిస్తూ రైతులను మోసం చేస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా మండల వ్యాప్తంగా రైతన్నలు నార్లు వేసుకొని పంటకు యూరియా అందించే దశకు వచ్చినప్పటికి యూరియా అందుబాటులో ఉంచకుండా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందుల పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వంపైన బురద చల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. నిన్నటి దాక మొన్న కాంగ్రెస్ ఎంపిలు రాష్ట్రానికి కేంద్రంపై ఒత్తిడి చేసి యూరియా తీసుకు వచ్చామని ఇంతకు ముందే రాష్ట్రంలో ఉన్న యూరియా నిల్వలు చూపి గొప్పలు చెప్పుకోవడం శోచనీయమన్నారు. తక్షణమే రైతులకు యూరియాను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గ్రామానికీ చెందిన సనుప చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5000రూపాయాలు అందజేసి కుటుంబాన్ని అదుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకలు మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి నిర్వహించనున్న పనుల జాతర: కలెక్టర్

**ప్రజాపక్షం/భూపాలపల్లి;**ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు చేపట్టిన పనుల జాతర2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారును ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22 న నిర్వహించనున్న పనుల జాతర2025 కార్యక్రమంపై ఎంపిఓ,డిపిఓ,పీఆర్ ఇంజనీర్లు,ఏపిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్శర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును తెలియజేసి వారి అభిప్రాయాలను సేకరించడం ముఖ్యమని అన్నారు.అలాగే ప్రతీ మండలంలో అదికారులు సమన్వయంతో పని చేసి ఈ జతరను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 3.93కోట్ల వ్యయంతో 1075 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓ,ఎంపిఓలు భాగస్వాములు కావాలని తెలిపారు.పనుల జాతర 2025లోభాగంగా ఆగస్టు 22న పంచాయితీరాజ్,గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం,నూతనంగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని ఆదేశించారు.ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభిచడం,నూతనంగా చేపట్టబోయో పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు.ఉపాధిహామీ పథకం క్రింద పశువుల పాకలు,అజోల్ల,చెక్డ్యామ్స్,కంపోస్ట్ ఫిట్స్,పౌల్ట్రీ షెడ్స్,స్వచ్ఛభారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్,ప్లాస్టిక్ వేస్ట్ మెనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు.ప్రతీ గ్రామ పంచాయితీలో ఆగస్టు 22న కనీసం ఒక పనికి భూమి పూజ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకంలో ఎక్కువ పనిరోజులుచేసిన దివ్యాంగులను గుర్తించి వారికి సన్మానించాలని అన్నారు.గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్,పారిశుద్య కార్మికులను గుర్తించి సమావేశంలో వారిని సాన్మనిచాలని తెలిపారు.అలాగే గ్రామంలో స్వచ్ఛందంగా చెట్లు పెంపకంలో పాల్గొని ఇతరుల భాగస్వామ్యంతో పచ్చదనాన్ని పెంపొందించడానికి తోడ్పాటు అందించిన వ్యక్తులను,కుటుంబాలను గుర్తించి వారిని కూడా సన్మానించాలని సూచించారు.నీటి సంరక్షణ,భూగర్భ జలాలు పెంచే పనులను చేపట్టిన లబ్దిదారులను గుర్తించి వారిని కూడా సన్మానించాలని అన్నారు.ఫల వనాలు,వనమహోత్సవం కింద ఈత మొక్కలు,తాడి చెట్లు,పండ్ల తోటలు పెంపకం లాంటి పనులను చేపట్టాలని గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీచేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ,డిఆర్డి బాలకృష్ణ,డిపిఓ శ్రీలత,పిఆర్ ఈఈ వెకటేశ్వర్లు,అన్ని మండలాల ఎంపిడిఓ,ఎంపిఓ,ఏపిఓ,పిఆర్ఈఈలు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానంతో సమానం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మనం దానం చేసే రక్తం ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదిస్తుందని రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పెసరు విజయేందర్ రెడ్డి, లైన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ పొన్నాల సంయుక్త తన జన్మదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ సాయిబాబా మందిరంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, లైన్ చంద్రశేఖర్ ఆర్య, రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. 42 యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి సంయుక్త, రామ్మోహన్ దంపతులు అందించారు. జనతా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అరవింద్, డాక్టర్ రోహిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులను పరీక్షించి మందులను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ బాధ్యులు ప్రకాష్ మార్గం ప్రభాకర్, రాజేశ్వరి, ఉష, నరసింహారెడ్డి , నిర్మల,మందిర ధర్మకర్తలు , వెయ్యి గండ్ల రమేష్, డాక్టర్ పూస సురేష్ కుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## బాధిత కుటుంబానికి శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** పోతిరెడ్డిపల్లి గ్రామ సీవీ ఆర్ న్యూస్ రిపోర్టర్ గిలకత్తుల శ్రీనివాస్ బాబాయి బీఆర్ఎస్ నాయకుడు గిలకత్తుల సోమయ్య, కొలన్ పల్లి గ్రామంలో గుమ్మడిరాజుల రాకేష్, జయరాం తండా గ్రామానికి చెందిన గుగులోతు చందునాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి జ్వాలా ట్రస్ట్ ఆర్థికసాయం



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలోని నర్సింహాసాగర్ గ్రామానికి చెందిన గుండ్ల లక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందగా ఖననం ఖర్చులు కూడా పెట్టుకోలేని పరిస్థితి లేదు, కటిక నిరుపేద కుటుంబం వీరిది ఊరి వారి సహాయంతో విషయం తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్టు వారు దాతల సహకారంతో పదిహేను వేల రూపాయలు గురువారం వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఇలాంటి వారికి అండగా ఉండాలని ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ దాతల సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్టు గౌరవ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి, హరికృష్ణ, కోడెం శ్రీకాంత్, గూడూరు వెంకన్న, గుమ్మడి సారయ్య, కార్యవర్గ సభ్యులు తాటి చంటి, వట్టం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని తల్లిగా భావిస్తూ అమ్మవారికి చేసేదే బోనాల పండుగ

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రకృతిని తల్లిగా భావిస్తూ అమ్మవారికి చేసేదే బోనాల పండుగ అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం రాయపర్తిలోని అంబేద్కర్ కాలనీలో మారమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని కాలనీలోని బొడ్రాయికి ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ప్రారంభించారు. ఆయనకు కాలనీవాసులు డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ దేవతలను పూజించడం మన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమన్నారు. గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలన్నారు. అనంతరం గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల మధూకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, బందెల బాలరాజు, పెరటి యాదవరెడ్డి, ఎండీ యూసుఫ్, కోల సంపత్, దబ్బెట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందురాం, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయిగౌడ్, ఐత రవి, ఉబ్బని మధు, చందు, లక్ష్మణ్, యాదగిరి, యాకూబ్, విష్ణు నరేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా కల్వర్టు రోడ్డు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కల్వర్టు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జఫర్‌గడ్ నుండి స్టేషన్‌ఘనపూర్ ప్రధాన రహదారిపై ఇటీవల కాలంలో ఉప్పుగల్లు నుండి పాలకుర్తి రిజర్వార్‌కి వెళ్లే కెనాల్ కాల్వ కాంట్రాక్టర్, ప్రధాన రోడ్డుపై కల్వర్టును నిర్మించడం జరిగిందన్నారు. కల్వర్టు నిర్మించి, మొరం పోసం బీటీ రోడ్డు పోయాలి, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కల్వర్టును మట్టి పోసి వదిలేయడంతో, రోడ్డు మొత్తం బురద మయంగా ఏర్పడి ప్రయాణికులకు ప్రమాదాలు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. దీనిని వెంటనే స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకుని రోడ్డు నిర్మాణం డాంబర్ రోడ్డుతో నిర్మించేలా చొరవ తీసుకోవాలన్నారు. వారం రోజులలో కల్వర్టు రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ప్రజలను, ప్రయాణికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నవీన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సృజన్‌కుమార్ నియామకం

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి భాగాల నవీన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత సృజన్ కుమార్‌ల నియామకం అయ్యారని బిజెపి జిల్లా అద్యక్షుడు సొడ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించినబిజెపి జిల్లా అధ్యక్షుడు సొడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంమోహన్‌రెడ్డికి, మాజీ అధ్యక్షుడు దశమంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కెవిఎల్ఎన్ రెడ్డి, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎండీ షరీఫ్ కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాశ్, కమలాకర్ రెడ్డి, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డైరీ పంపిణీ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో 100 మంది విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు డైరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం డి సూర్యప్రకాశ్, ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి కుమారస్వామి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

## సామాజిక దృక్పథం ఉన్న ఫొటోలు సమాజాన్ని మేల్కొలుపుతాయి

**ప్రజాపక్షం/హనుమకొండ :** సామాజిక ధృక్పదం ఉన్న ఫోటోలు సమాజాన్ని మేలుకొలుపుతాయని శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ అన్నారు. జర్నలిస్టులు తనకు, తాను జర్నలిస్టులకు ఒకరికి ఒకరం అండగా నిలుస్తున్నామని చెప్పారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని చెప్పిన డాక్టర్ బండా ప్రకాశ్ తనకు ప్రభుత్వం నుండి సీడీఎఫ్ నిధులు విడుదలయ్యాక మొట్టమొదటి నిధుల కేటాయింపు ప్రెస్ క్లబ్ కే కేటాయిస్తానని జర్నలిస్టుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ విజేతలకు "బహుమతి ప్రధానం" కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఉత్తమ వార్త చిత్రం విభాగంలో "జీవనవైవిద్యం" కాప్షన్ ఫోటోకు సాక్షి దినపత్రిక స్టాఫ్ ఫోటో గ్రాఫర్ పెద్దపల్లి వరప్రసాద్ కు ప్రధమ బహుమతి కింద రూ. 10,000 చెక్కు, మెమోంటో, ప్రశంసాపత్రం అందించి దశ్శాలువాతో సత్కరించారు. "ఆపత్కాలం" కాప్షన్ ఫోటోకు గాను ఎతెమాద్ దినపత్రిక ఫోటోగ్రాఫర్, షర్ఫొద్దిన్ మాషూక్ కు ద్వితీయ బహుమతి కింద రూ. 5,000 చెక్కు, మెమోంటో, ప్రశంసాపత్రం అందించి దుశ్శాలువాతో సత్కరించారు. "ఆసరా సంబురం" ఫోటోకాప్షన్ ఫోటోకు గాను నమస్తే తెలంగాణ దినపత్రిక ఫోటోగ్రాఫర్ , మేరుగు ప్రతాప్ లు తృతీయ బహుమతి కింద రూ. 3,000 చెక్కు, మమోంటో, ప్రశంసాపత్రం అందించి దశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఈనెలాఖరు వరకు గౌరవ సభ్యులకు ప్రైవేటులో స్థలం అందించే ప్రకటన చేస్తామని చెప్పారు. దేశంలో క్లబ్ సభ్యులకు ఉచితంగా ఇన్సూరెన్స్ లు చేయించిన ఘనత తమదేనని, ఇప్పుడు ఫోటో గ్రాఫర్ మిత్రులకు "ఫోటో కాంపిటీషన్" నిర్వహించిన చరిత్ర తమదేనని చెప్పుకొచ్చారు.క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య మాట్లాడుతూ క్లబ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఘనత తమ కమిటీకే దక్కుతుందని అన్నారు. ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, ఫోటో, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సంపెట సుధాకర్, క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, క్లబ్ ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, అల్లం రాజేష్ వర్మ,జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్, పొడికొట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీశ్, ఎండీ, నాయకులు ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు,పెద్ద సంఖ్యలో ఫోటో, వీడియో జర్నలిస్టులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.